## పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ

**పత్రికా ప్రకటన** **తేది.18-01-2022.**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రింది ఇచ్చిన కర్ఫ్యూ నియమాలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు అకారణంగా రోడ్లపై తిరిగితే వాహనాలను కూడా సీజ్ చేయడం జరుగుతుంది.**

ప్రస్తుతం కరోనా కేసులు విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న దృష్ట్యా, వైరస్ వ్యాప్తి నియంత్రణలో భాగంగా **ది.18.01.2022వ తేదీ నుండి ది.31.01.2022వ తేదీ వరకు రాత్రి 11 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 5 గంటల వరకు నైట్ కర్ఫ్యూ** అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది.

కరోనా వ్యాప్తిని కట్టడి చేయడానికి ప్రజల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని పోలీస్ అధికారులు మరియు సిబ్బంది శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తున్నారు. కావున విజయవాడ నగర ప్రజలు కరోనా వైరస్ వ్యాప్తిని నియంత్రించడానికి ప్రతి ఒక్కరూ కర్ఫ్యూ ఆంక్షలను పాటించి పోలీసు శాఖకు సహకరించాలి. ముఖ్యంగా అకారణంగా రోడ్లపై తిరిగే వారిపై ఉపేక్షించకుండా కేసులు నమోదు చేయడంతో పాటు వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది. అలాగే నిర్ధేశించిన అత్యవసర సేవలు మినహా కర్ఫ్యూ సమయంలో అన్ని దుకాణాలను మూసివేయాలి. మినహాయింపు ఉన్న సేవలకు సంబంధించి డ్యూటీ పాస్ మరియు ఐ.డి. కార్డు అలాగే వైద్య సహాయం నిమిత్తం హాస్పిటల్‌కు మరియు మందుల కొనుగోలుకు మెడికల్ షాపులకు వెళ్ళే వారి వద్ద సంబంధిత మెడికల్ ధృవ పత్రాలు తప్పనిసరిగా ఉండాలి.

⇨ కర్ఫ్యూ నుంచి ఆసుపత్రులు, మెడికల్ ల్యాబ్‌లు, ఫార్మసీ రంగాలతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, టెలీ కమ్యూనికేషన్‌ల వారు, ఇటర్నేట్ సర్వీసుల వారు, ప్రసార సేవలు, ఐటీ, ఐటీ సంబంధిత సేవల వారు, పెట్రోల్ బంకులు, విద్యుత్, నీటి సరఫరా, పారిశుధ్య సిబ్బందికి మినహాయింపు ఇవ్వడం జరిగింది.

⇨ అత్యవసర విధుల్లో ఉండే న్యాయాధికారులు, కోర్టు సిబ్బంది, స్థానిక సంస్థలకు చెందిన సిబ్బందికి కూడా కర్ఫ్యూ ఆంక్షల నుండి మినహాయిపు ఇవ్వగా, కాని వారు విధి నిర్వహణకు సంబంధించి గుర్తింపు కార్డులు తప్పక చూపించవలసి ఉంటుంది.

⇨ కర్ఫ్యూ సమయంలో గర్భిణులు, చికిత్స పొందుతున్న వారు, విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్ల నుండి బస్టాండ్ల నుండి రాకపోకలు కొనసాగించే వారు సంబంధిత ఆధారాలు అనగా ప్రయాణ టికెట్లను చూపించటం ద్వారా గమ్య స్థానాలకు చేరుకోవచ్చు, అలాగే సరుకుల రవాణా వాహనాలకు కూడా కర్ఫ్యూ నుండి మినహాయింపు ఇవ్వండం జరిగింది.

⇨ ప్రజారవాణా వాహనాల్లో సిబ్బందితో పాటు ప్రయాణికులు తప్పని సరిగా మాస్కులు ధరించాలి, దానిని అతిక్రమించిన వారికి రూ.100 జరిమానా విధించడం జరుగుతుంది. కోవిడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై **విపత్తు నిర్వహణ చట్టం-2005లోని నిబంధనల ప్రకారం సెక్షన్ 51 నుండి 60 వరకు, సెక్షన్ 188 ఐ.పి.సి. మరియు చట్టపరిధిలోని ఇతర నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం** జరుగుతుంది.

పైన పేర్కొన్న నిబంధనలకు భిన్నంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర పోలీస్ కమీషనర్ గారు తెలియజేశారు.

-- xx --